

# మా తుఝే సలామ్

ఎనుగంటి వేణుగోపాల్

'సారే జహాఁసే అచ్చా.

'హిందూస్థాన్ హమారా హమారా...'

ఏ ఆర్తి గీతం గుండె గొంతుకని నొక్కిపట్టేసిందో... పెదాలు వణుకుతోంటే.... స్వరపేటికలోనే ఆగిపోయిందా పల్లవి, ఆవేదన హృదిఫలకం మీద విషాదాన్ని లిఖిస్తోంటే—

అనునిత్యం నరనరాన ఓంకారనాదమై ప్రతిధ్వనించే ఆ స్వరాన్ని లయబద్ధంగా ఉచ్ఛరించలేకపోతున్నాడా వృద్ధుడు.

## కథ

"సారే జహాఁసే అచ్ఛా
హిందూస్తాన్ హమారా హమారా..."
జాతీయభావం నరాల్ని స్వరపరుస్తూ... దేశభక్తి అణువణువునీ ఉత్తేజితం చేస్తోంటే... స్వరం తగ్గించి... అతనలా లయబద్ధంగా పారవశ్యంలో పాడుతూనే ఉన్నాడు.
శత్రువైతేనేం... ఎవరికీ పట్టకూడనిదీ గతి... తట్టుకోలేకపోయాడా సెంట్రీ. కంటి నీరరొత్తుకుంటూ తను పహరాకాస్తోన్న ఆ సెల్‌కి దూరంగా జరిగాడు.

మంచుశకలం కరిగి నీటి అలై ఎగిసిపడినట్లు... గాజుకళ్ళలోంచి కన్నీటి ముత్యాలు జలజలా రాల్తున్నాయి.

అతనొక ఖైదీ!

యుద్ధసీమలా బీభత్సంగా ఉందదతని మనో క్షేత్రం!!

ఆ వయోవృద్ధుడిని ఆ స్థితిలో చూస్తోన్న సెంట్రీ కన్రెప్పల మాటున సైతంఒక తడిపొర తళుక్కుమంది. వృద్ధుడి వంకిక చూళ్ళేక దృష్టి మరల్చి శూన్యంలోకి చూస్తుండిపోయాడు.

తలని మోకాళ్ళ మధ్య దూర్చి వెక్కి వెక్కి రోదిస్తున్న వాడల్లా ఆగి... పక్కనే పడి ఉన్న ఉత్తరాన్ని చేతుల్లోకి తీసుకొని ఆర్తిగా తడిమాడా ఖైదీ. తలెత్తి మరోసారి ఆ అక్షరాల వెంట మసక బారిన చూపుల్ని కదిల్చాడు.

విషాదాంతానికి నిలువెత్తు సాక్ష్యంలా... కన్నీటి పారదర్శక పొరల్లోంచిఅల్లుకుపోయి అక్షరాలు...

"నాన్నా —

అ...అ...అమ్మ... నిన్నే కలవరిస్తూ కన్నుమూ..."

కూతురు పంపిన ఆ కబురు... అతడి హృదయ స్పందనల్ని నొక్కిపడ్తోంది. శోకం అగ్నిశిఖలా విరుచుకుపడుతోంటే... ఆపై చదవలేకపోయాడు.

ఏవేవో భార్య తాలూకు జ్ఞాపకాల దొంతరలు...

ఆమెతో గడిపిన మధురక్షణాల పరిమళాలు మనసు పొరల్ని హత్తుకుంటున్నా... వశం తప్పక... చెక్కిలిపై జారుతోన్న కన్నీటిధారల్ని మోచేత్తో తుడుచుకొన్నాడు.వ్యధని గుండె అంచున అదిమిపడుతూ... అలుపెరగని సైనికుడిలా తిరిగి ఉద్వేగభరితంగా ఉచ్చరించడం ప్రారంభించాడు.

"సారే జహాఁసే అచ్ఛా
హిందూస్తాన్ హమారా హమారా..."

జాతీయభావం నరాల్ని స్వరపరుస్తూ... దేశభక్తి అణువణువునీ ఉత్తేజితం చేస్తోంటే... స్వరం తగ్గించి... అతనలా లయబద్ధంగా పారవశ్యంలో పాడుతూనే ఉన్నాడు.

శత్రువైతేనేం... ఎవరికీ పట్టకూడనిదీగతి... తట్టుకోలేకపోయాడా సెంట్రీ. కంటి నీరరొత్తుకుంటూ తను పహరాకాస్తోన్న ఆ సెల్‌కి దూరంగా జరిగాడు.

మాతృభారతి కోసంవిధి నిర్వహణలో సాహసం చేయడం త్యాగమైతే —

సరిగ్గా ఆ దేశభక్తి పరాయణత్వానికి చెల్లించబడిన మూల్యం కరిగిపోయిన అతడి యవ్వనం... అణువణువునా విషాదమరకల్ని అద్దుకొని సాగిస్తోన్న ప్రస్తుత వృద్ధాప్యం... వెరసి ఆ వ్యక్తి సంపూర్ణ జీవనకాలం.

గత పాతికేళ్ళుగా అక్కడి జైళ్ళలో మగ్గుతూనే ఉన్నాడతను. ప్రస్తుతం 'షహిల్‌వాల్' జైల్లో ఉన్నాడు.

ఆజైలు పాకి... స్తా... న్... లో... వుం... ది!!

అతని పేరు —

బోస్... చంద్రబోస్...!

భారతీయ సైనికాధికారి. భారత గూఢచారి విభాగం (RAW) నుండి ఎన్నిక కాబడి... విధి నిర్వహణలో భాగంగా శత్రుదేశంలో చొరబడ్డాడు విధి వక్రించిందో... తలరాతే ఆ అభాగ్యున్ని వెక్కిరించిందో ... గూఢచర్యం ఆరోపణపై పాతికేళ్ళక్రితం పాకిస్తాన్ సైన్యం అరెస్టు చేసింది.

ఎన్నెన్ని జైళ్ల మృత్యు వాకిళ్లు తిరిగాడని...?!

ఎంతెంత గుండెకోత వాత పడ్డాడని...?!

శత్రుసైన్యానికి దొరకడం... క్షణక్షణం మరణయాతన అనుభవించడం... నిజమైన సైనికుడికి అంతకంటే పెద్ద శిక్ష ఇంకేం ఉంటుంది!? అరెస్టయిన నాటి నుండి జీవచ్ఛవంలా జీవిస్తున్నాడు.

స్వదేశాన్ని వదలి వచ్చినప్పుడు... భార్య పొత్తిళ్ళలో ఉన్న ఆనాటి పసిబిడ్డ ముఖమే అనుక్షణం గుర్తుకొచ్చి గుండెని మెలిపెట్టేస్తుంటుంది. గతకాలపు జ్ఞాపకాల పుటల్ని తిరిగేస్తాడు... అదీ కాసేపే! తిరిగి భోరుమని విలపిస్తాడు. గుండె తడి కంటితడి అవుతుంది. వలవలా ఏడ్చేస్తాడు.

"హిందీ హైఁ, హమ్
వచన్ హైఁ, హిందూస్తాన్ హమారా..."

...పాడటం పూర్తి చేశాడు.

బోసు గీతాన్ని ఆపడం గమనించి తిరిగి అతడి సెల్ దగ్గరకొచ్చాడు సెంట్రీ.

"బోస్..." పిలిచాడు గొంతు తగ్గించి.

"ఈ విషాద వార్తని ఎలా భరిస్తున్నావయ్యా? భార్యపోయిందని తెలిసి కూడా ఇంకా ఆ గీతం పాడుతూ కూచున్నావా... ఏం మనిషి వయ్యా నువ్వు...!" తిరిగి కాస్త తీవ్రంగా అన్నాడా సెంట్రీ.

సమాధానంగా ఆ వృద్ధుడు తలతిప్పి తన గాటికళ్ళతో నిర్వేదంగా చూసి ఎప్పట్లా తలొంచుకున్నాడు.

'నీ భార్య చనిపోయింది. ఉన్న ఒక్కగానొక్క బిడ్డ ఎలా ఉందో తెలీదు. నీలాగా కొందరు ఇక్కడ... ఇక్కడి వాళ్ళు ఇండియాలో... శవాలై బతుకుతున్నారు. సైనికులుగా మీరేం అనుభవించారనని పట్టించుకొంటున్నాయా. ఈ ఇరుదేశాలు?నీలాంటి నిర్భాగ్యుల కోసం ఏం చేస్తున్నాయీ దేశాలూ" సెంట్రీ గొంతులో కించిత్ ఆవేశం.

మౌనం వహించాడు.

"ఇలాగే నీ బ్రతుకుని శిథిలపర్చు కొంటావా? ఎదిగిన నీ బిడ్డని అక్కున చేర్చుకొని ప్రేమగా స్పృశించాలని లేదా?" చనువుగా ప్రశ్నించాడు.

"అ... అదెలా సాధ్యం?" వృద్ధుడి భృకుటి ముడివడింది.

"నే సాధ్యపరుస్తా. నువ్విక్కడి నుండి తప్పించుకోడానికి సాయం చేస్తాను..." సెంట్రీమాట పూర్తవనే లేదు. చివ్వున తలెత్తాడా వృద్ధుడు. ఆ వృద్ధనేత్రాల్లో విస్మయపు విస్ఫోటనం...

నాకూ స్పందించే హృదయం ఉంది. నిన్ను

నిర్మల కొడుకు వంశీని కోపంగా అడిగింది ఏరా? తమ్ముడికి బూతుమాటలు నేర్పిస్తున్నావా?

"అదేంలేదు మమ్మీ బూతు పదాలు ఏవేం మాట్లాడకూడదో విడమరిచి చెబుతున్నానంతే! అన్నాడు వంశీ.

—చందూవంశీ
ప్రొద్దుటూరు



చూస్తున్నప్పుడల్లా... నా పసి తనాన యుద్ధంలో వీరమరణం పొందిన నాన్న గుర్తొస్తుంటాడు.

సెంట్రీ కంఠంలో మార్దవం. చూపుల్లో ఆర్ద్రత.

పెదవి విప్పలేదా వృద్ధ సైనికుడు.

"చెప్పవేం... సాయం చేయనా? రెట్టించి అండిగాడు."

"అక్కర్లేదు."

నీ కోసం కాకపోయినా నీ రాకకోసం నిరీక్షిస్తోన్న కుటుంబం కోసమైనా...

వ్యక్తి కంటే కుటుంబం గొప్పది కావొచ్చు. కానీ కుటుంబానికంటే ఉన్నతమైనది దేశం. ఆ దేశం కోసమే నా ఈ దేహం అయితే ఒకటే బాధిస్తోంది. నా దేశానికి సేవచేయలేకపోతున్నానని... జన్మ భూమి రుణం తీర్చుకోలేక పోతున్నానని... అంతే... అదొక్క వేదనే దహిస్తోంది. నా దేహాన్ని... ఆ సైనికుడి చెక్కిలిపై ఓ అశ్రుకణం మెరిసింది.

పెదవి విరిచి మౌనం వహించాడు సెంట్రీ.

* *

వయోభారాన్ని సైతం లెక్క చేయకుండా... ట్రిగ్గర్ నొక్కి వదలిన బులెట్‌లా.... దుసుకుపోతున్నాడు బోస్.

సుశిక్షితుడైన భారతీయ సైనికుడతను.. పాకిస్తాన్ భౌగోళిక స్వరూపమంతా అతని మస్తిష్కంలో నిక్షిప్తమై ఉంది. పాతిక కాదు కదా... వందేండ్లు గడిచినా ఆ పటం అతడి మనసుపుటల మీంచి చెదిరిపోదు.

ఆయాసం... శరీరాన్ని ఆవరిస్తోంటే... ఆగాడొక్క క్షణం...

జైల్లో తాను గడిపిన చివరి దృశ్యం కనుపాపల ఉపరితలాల మీద ఆవిష్కరింపబడ్తోంది...

"బోస్"... ఎప్పట్లా ఆప్యాయతతో కాదు.. స్వరంలోని వణుకుని దాచే యత్నం చేస్తూ.... పిలిచాడు సెంట్రీ, బదులుగా తలపరికించాడు బోస్.

"నీ... నీకెలా చెప్పాలో అర్థం కావడం లేదు..." కంటి తడినీటి ఉప్పెనై కదలుతోంటే ఆపుకోలేక పోయాడా సెంట్రీ — "నీకు ఉ... ఉరి శిక్ష విధించబడింది..." విలపిస్తూనే ఆ సెల్‌కి దూరంగా వెళ్లాడతను.

గుండెలో విస్ఫోటనం...



'పేకాటలో జీతమంతా పోగొట్టుకొని అద్దం, పౌడర్ డబ్బా కొనుక్కొస్తున్నావేం? అడిగాడు శ్రీను శేఖర్‌ను.
'జీతం పోగొట్టుకున్నందుకు మా ఆవిడ అరపకుండా ఉండేందుకు'

—చంద్రావంశీ
ప్రొద్దుటూరు

ఉరిశిక్ష పడినందుకు కాదు! శత్రుదేశంలో తుది శ్వాస విడవాల్సి వస్తున్నందుకు....!! పాకిస్తాన్ గడ్డ మీద తన జీవన సంధ్య వాలిపోతున్నందుకు...!! వీర జవాన్ మరణానికి భయపడడు.

— ఆ జ్ఞాపకాన్ని స్మృతిపథం నుండి చెరిపేసి ఒక్కక్షణం కనురెప్పల్ని మూసేస్తూ గాఢంగా నిట్టూర్చాడు బోస్.

ఆ సైనికుడి అంతరంగం ఆర్తిగా ఆలాపిస్తోంది —

"జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపీ గరీయసీ...." మరు నిమిషంలో వృద్ధుడి కనుకొనల్లో మంచుశకలం బ్లాస్టయ్యింది.

అణుబాంబుల అట్టహాసాలతో అటు భారత్ — ఇటు పాకిస్తాన్ అణువణువున శత్రుత్వాన్ని ఒంపుకొంటున్న ఈ తరుణంలో...

నేస్తమా నీ తోడు నేనున్నానంటూ స్నేహహస్తం చాచి.. నీ ప్రాణాల్నే పణంగా పెడుతూ... మనుషుల మధ్య పరిమళించాల్సింది కేవలం మానవత్వమేనంటూ?... మహోన్నత విశ్వ శాంతి చరణాన్ని వచించిన మిత్రుడా —

"నీ కిదే నా సైనిక వందన" అంటూ మనసులోనే సెంట్రీకి శాల్యూట్ చేసి ముందుకి కదిలాడా వృద్ధ జవాన్.

ఏ పాకిస్తాన్ టెర్రరిస్టులైతే సైనికుల కళ్లు గప్పి దొంగచాటుగా వాస్తవాధీన రేఖను దాడి ఇండియాలోకి చొరబడతారో.. అదే వ్యూహాన్ని ఎన్నుకొన్నాడు బోస్.

అతనిపుడు —

స..రి..హ..ద్దు.. రే..ఖ..కు.. స..మీ..పం..లో.. ఉ..న్నా..డు..!

పాతిక సంవత్సరాల తపోదీక్షానంతరం —

ఓ అద్భుతదృశ్యం కనుపాపలపై దృశ్యీకరింపబడినట్లు... ఆవిష్కృత హరివిల్లు మైమరపిస్తూ ఎదలోగిలలో విరిసినట్లు... భరతమాత దర్శనమౌతూంటే.. క్షణకాలం తనను తాను మరచిపోయాడు.

సరిహద్దు రేఖను దాటి ఎలాగైనా భారత భూభాగంలోకి ప్రవేశించాలన్న తపనతో —

తన ఉనికిని పసిగట్టి వెన్నంటి పస్తోన్న ఓ పాకిస్తాన్ సైనికుడి ఆగమనాన్ని గమనించనే లేదు... సరిహద్దు రేఖ వెంబడి ఉండే కంచెని దాటే ప్రయత్నంలో ఉన్నాడు...

అప్పుడు గర్జించింది ఆ పాకిస్తాన్ జవాన్ చేతిలోని తుపాకి... తూటాలతని దేహాన్ని ఛిద్రం చేస్తోంటే—

శక్తినంతా కూడదీసుకొని... కంచెలోంచి భారత భూభాగంపైన తూలిపడ్డాడు.

భరరతమాత శ్వాసలా... తన జన్మభూమి ఉపరితలాల మీంచి... అలలు అలలుగా...

"జయ జయ జయ
ప్రియభారత జనయిత్రీ దివ్యధాత్రీ..."

అనే గీతం శ్రావ్యంగా వెలువడ్తున్న భ్రాంతి... ఒడలు పులకరిస్తోంటే... ఆ మరణ స్థితిలో సైతం పరవశించి పోయాడతను.

రక్తసిక్తమైన చేతుల్లోకి పుణ్యభూమి పవిత్రమైన మట్టిని తీసుకొని పెదాలకాన్చుకొంటూ —

"మా తుఝే సలామ్..." వణుకుతున్న కంఠంతో ఆర్తిగా ఆలాపిస్తూ.. స్వాధీనం తప్పిన కుడిచేత్తో భరతమాతకి వందనాలర్పించే ప్రయత్నం చేస్తూ—

సె..ల..కొ..రి..గా..డా...
వృ..ద్ధ..సై..ని..కు..డు...!

అతడి తుదిశ్వాస అనంత వాయువుల్లో కలిసిపోయిన మరుక్షణం... బిల బిలమంటూ భారతీయ సైనికపటాలం వచ్చి చేరిందక్కడికి.

అక్కడ —

నేలమీద కొన్ని అక్షరాలు రక్తసిక్తమై కన్పించాయి వాళ్ళకి...

"తల్లీ భారతీ!—

మరుజన్మ సంప్రాప్తించబడితే నేను వీర జవానుగానే మళ్ళీ నీ ఒడి చేరతాను..."

*

ప్రియభారత జనయిత్రీ దివ్యధాత్రీ..."
అనే గీతం శ్రావ్యంగా వెలువడ్తున్న భ్రాంతి... ఒడలు పులకరిస్తోంటే... ఆ మరణ స్థితిలో సైతం పరవశించి పోయాడతను.
రక్తసిక్తమైన చేతుల్లోకి పుణ్యభూమి పవిత్రమైన మట్టిని తీసుకొని పెదాలకాన్చుకొంటూ —
"మా తుఝే సలామ్..." వణుకుతున్న కంఠంతో ఆర్తిగా ఆలాపిస్తూ.. స్వాధీనం తప్పిన కుడిచేత్తో భరతమాతకి వందనాలర్పించే ప్రయత్నం చేస్తూ—